# కనకమ్మతో కాపురం

పేరిశాస్త్రి బ్రాహ్మణార్థాలు చేసుకు బ్రతికే ఒక వైదిక యువకుడు. అతను నివసించే గ్రామంలోనే కాక ఆ పరిసర గ్రామాల్లోకూడా అతనంటే మంచి గౌరవభావం ఉండటంవల్ల అతని కేలోటూ లేకుండా జరిగిపోతోంది. గోదాన, భూదానాల్లాటివి సంపాదించటం చేత పాడీ, పంటలు కూడా సమృద్ధిగా వున్నా యతనికి.

కొద్దికాలం క్రితమే తల్లి, దండ్రులు గతించినమూలంగా స్వతంత్రంగా జీవిస్తున్నా డతను. అతని స్థితి బాగా వుండటంవల్ల ఒక బ్రాహ్మణు డతనికి, తన గారాల కూతురు "కనకమ్మ" నిచ్చి పెళ్ళి చేశాడు. కనకమ్మ కాపురానికి రాగానే, అప్పటివరకు వండి పెడుతున్న అప్పగారిని సారె చీరెల్తో పంపేశాడు, ఆమె కాపురానికి.

కనకమ్మ నిజంగా కనకదుర్గా దేవిలా బంగారు విగ్రహంలా వుంటుంది. కొంతకాలం వాళ్లు చిలకాగోరింకల్లా కాపురంచేశారు. అప్పటికి కనకమ్మకు పెరిబాగుల తనం, మంకుతనం పెట్టని ఆభరణాలని గుర్తించాడు, శాస్త్రి.

ఒకనాడు భోజనమయ్యాక శాస్త్రికి తమలపాకులు చిలకలుగా చుట్టి అందిస్తూ అంది కనకమ్మ-

"మీరు పెనకేసిన సొమ్ము దాదాపు నాలుగువేలదాకా వుంటుంది కదా! నే నివ్వాళ గర్భిణిని కదా! మనకి ఒక ఆడపిల్ల పుడుతుందే అనుకోండి. అది పెళ్లీడు కొస్తే, దానికి నగలుండొద్దూ? అందుకని ఆ డబ్బుతో ఒడ్డాణం, వంకీగాజులు, దండకడియం, కాసుల పేరు, రవ్వల నెక్లేసు, కెంపుల దుద్దులు, వజ్రపుటుంగరం, ముక్కుపుడకా—ఒకటేమిటి అన్నీ చేయించేసెయ్యండి. తర్వాత అవి నా ద్వారా నా పిల్లకి సంక్రమిస్తాయి! ఏమంటారు?"

పేరిశాస్త్రికి ఒక తుపాను వీచి ఆగినట్లనిపించింది. "ఏమిటే? నీ సొద...ఇంకా ఏమీ లేందే పెళ్లీడు పిల్లంటావ్. అసలు మొగో, ఆడో కలగన్నావా?" అన్నాడు విసుగ్గా.

"మొగా లేదు, మొద్దలూ లేదు ఆడపిల్ల పుట్టి తీరాల్సిందే, మీ రాసొమ్ముతో నగలూ చేయించాల్సిందే!" అంది బుంగమూతి పెట్టి.

చూద్దాంలే పడుకో, నాకు నిద్ర రొస్తోంది" అన్నాడు తప్పించుకోవడానికి. అబ్బే, అలా వదుల్తుందీ ఆ పెంకిఘటం! పడుకున్నవాణ్ణి చెవి మెలిపెట్టి లేపింది. ఆ రాత్రి 12 గంటలదాకా విసిగించి "అలాగే" అనిపించిం దతని చేత.

అదిమొదలు అతన్నామె వారంరోజులు విసిగించింది, ఆగొడవతో. అప్పటికి కించిత్తు పిచ్చికూడా ఉందని నిర్ధారణ చేసుకున్నా డతను, ఆమెకి.

ఒకరోజున తెల్లవారకుండానే లేపి మొదలెట్టింది సొద, భర్తతో. ఆవేళ మధ్యాహ్నం ఒంటిగంట దాకా ఆ గొడవే. అప్పు డతనికి కాసిని మెతుకులు పెట్టి, "నగలు చేయిస్తేనేగాని, తా నిక అన్నం ముట్టనని" శపథం చేసి, బైటికి వెళ్ళి కంసాలిని వెంటబెట్టుకొచ్చింది.

ఇక లాభం లేదనుకున్నా డతను. "పోనిలే, చేయిస్తే అవి ఆమెవద్దే ఉంటాయికదా" అనుకుని ఆవేళ బంగారం తెప్పించి "నగలు తొందరగా చేసి యివ్వమని," కంసాలిని పంపేశాడు. అప్పటికి సాయంత్రం 3 గంటలైంది. కనకమ్మ తృప్తిగా భోంచేసిం దప్పుడు.

కొన్నాళ్ళకి నగలు తయారై వచ్చాయి. వాటిని వంటినిండా



విజయవాడ స్టాకిస్టులు
ఎక్సెల్ కార్పొరేషన్, మెయిన్ బజారు.
విజయనగరం స్టాకిస్టులు:
మెసర్సు: మహమ్మద్ యాసిన్ బ్రదర్సు
జనరల్ మర్చంట్సు.

ఆమె నగలమీద వుంది, అతని దృష్టి. అవి ఎలా తాకెయ్యటమా అని అతని ధ్యాస.

"మా అమ్మాయి పుట్టిల్లు కులాసాగావుందా?" అడిగిం దామె.

"ఆఁ, కులాసాగానే వుంది. మొన్ననే ప్రసవించింది, ఆడపిల్ల" అన్నాడు ప్రయత్నంగా. అదే అతని ధ్యాసకి నాంది అయింది.

"వస్తున్నందోరోజుని బారసాల. మీరు కూడా రావాలని నా కోర్కె. మిమ్మల్ని పిలవటానికొచ్చాను. పెళ్ళయినతర్వాత నేను రావటం ఇదే మొదటిసారి. మీ యిల్లు మరిచిపోయి వెదుకుతుంటే పొద్దెక్కింది; బ్రాహ్మలయిల్లేకదా, శాస్త్రి అడిగి భోంచేసి వెడదామనివచ్చాను" అన్నాడు.

"ఐతే యేంలే నాయనా, తప్పులేదు. మీ మామగారు పక్కవూరికి బారసాల కెళ్ళారు. ఆయన అలా పాటికి వస్తానే వుంటారులే. ఈ సంగతి విని పొంగిపోతారు" అంది.

"అలాగా?" అంటూ కంగారుగా భోజనం పూర్తిచేసి, చెయ్యికడుక్కుని లేచి అన్నాడు.

"మీ మనవరాలికి మీ పేరే పెడుతున్నాను."

"అంతకన్నానా నాయనా. నా చిట్టి కనకమే..." అని మురిసి పోయిందావిడ.

"మరి నే వెళతానత్తా" అన్నాడు.

"అయ్యో! మామగారొస్తే చూడా ఉండవూ?" అంది.

"అబ్బే, నాకు తొందరపనులున్నాయమ్మా," అన్నాడు.

"సరేలే నాయనా, ఇదిగో ఈ పెన్నీసు నా మనవరాలికి చాలు పెయ్యించేం, మేం రావటం కొంచెం మందూరా, మనకా అవకాశం" అని దాన్ని తీసి యిచ్చింది.

అదేసమయం మనుకుని, దాన్ని పుచ్చుకుని, అసాధు ఎందరో పుట్టాలొస్తారు, మీ అమ్మాయికి ఏం నగల్లేవు; పదిమందిలో ఎలా తిరుగుతుందో యేమో" అన్నాడు గోళ్ళు గిల్లుకుంటూ.

"నా పుల్లమ్మకి నగ లేకపోవటమేం ఖర్మం. నావన్నీ దానికి చెందాల్సినవే; ఇస్తాను పట్టుకెళ్ళు. ఎప్పుడైనా కావలిస్తే నేనే ఒకసారి అడిగి తీసుకుంటాలే" అంటూ ఆ వెర్రి కనకమ్మ నగలన్నీ ఒలిచి యిచ్చింది. అన్నీ మూట కట్టుకుని త్వరితంగా వెళ్ళిపోయా డతను.

కాసేపటికి పేరిశాస్త్రి వచ్చాడు. జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పి "బారసాలకి వెళ్ళాలి త్వరగా భోంచేయండి" అంది.

"ఏ బారసాల వల్లకాడుగానూ, కొంప తీశావు, ఆ దొంగవెధవ ఎలా వెళ్ళాడే?" అడిగాడు శాస్త్రి, ఆత్రంగా.

"ఆఁ, వాడు దొంగా? అలా ఉత్తరంగా వెళ్ళాడు, తొందరగా వెళ్ళి పట్టుకోండి" అని తొందరపెట్టింది.

శాస్త్రి కంగారుగా సైకిలుమీద వెళ్ళాడు. కొంతదూరంలో, ఒక చెరువుతోట ప్రక్కగా రోడ్డుమీద వెళ్తూ దొంగ కనిపించాడు. "అగరా దొంగవెధవా, నీ పని పట్టిస్తా" అంటూ వేగంగా సైకిలు తొక్కసాగాడు శాస్త్రి. అది విని, దొంగ తోటలో దాక్కున్నాడు. కొంచెం వెళ్ళి తోట ప్రక్కని రోడ్డుమీద దిగి, సైకిలు స్టాండు వేసి దొంగని పట్టుకోవాలని తోటలో దూరాడు శాస్త్రి.

దొంగ ఇంకో వైపునుంచి మెల్లిగా రోడ్డుమీదకి వచ్చి సైకిలెక్కి వేగంగా తొక్కుకుంటూ వెళ్ళిపోయాడు. శాస్త్రి వళ్ళు గీసుకుపోయే చెరుకు ఆకుల్ని తప్పించుకుంటూ బైటికి వచ్చి చూసేసరికి, రోడ్డు మలుపు తిరిగి కనిపించకుండా పోయాడు దొంగ.

శాస్త్రి దుఃఖంతో ఇంటికి చేరాడు. శాస్త్రి ఇంత జరిగినా కనకమ్మ ఇంట్లో కూర్చుని తాపీగా భోంచేస్తోంది. శాస్త్రి లోపలికి వచ్చి "తాపీగా భోంచేస్తున్నావు గాని, నగలుపోయాయి" అన్నాడు.

"ఎక్కడికండీ?" అంది కనకమ్మ నాగదీసుకుంటూ.

"ఏం, బారసాల కనుకున్నావా!... కాదులే, పిచ్చాసుపత్రి విశాఖపట్నం!" అన్నాడు తీవ్రంగా.

"ఇంత ఆలస్యంగా వచ్చారేం! ఆకలేయటం లేదూ?" అందావిడ.

"నువ్వు కూతురికి నగలిస్తే, నే నల్లుడికి సైకిలు బహుమతి ఇచ్చాను, చూస్తే ఎలా వుంటుంది!" అంటూ దిగాలుగా తీసిన వస్త్రంలా కూలబడ్డాడు గోడకి, కనకమ్మతో సాంతం పలికిస్తూన్న పేరిశాస్త్రి.

★

16 జ్యూయల్సు చెయిన్ రిస్టువాచ్



సిల్వర్ కలరు. 16 జ్యూయల్సు ... గ్యారంటీ. ధర రు. 5. పోస్టేజి రు. 1-8. అదనం. Swiss Watch Suppliers B. B. 1992, (A. P. M.) Delhi